క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

కుంటాల: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు అర్థశాస్త్రం, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులను ఆంగ్లంలో బోధించేందుకు అర్హులైన అధ్యాపకులు ఈనెల 11లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎత్రాజ్ రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఎకనామిక్స్, బీఎడ్ పూర్తి చేసిన వారు అర్హులని.. బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యతనిస్తామని పేర్కొన్నారు. ఆగస్టు 12న డెమో నిర్వహిస్తామని.. పూర్తి వివరాలకు 96666 63309 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

అనంతపేట కేజీబీవీలో..

నిర్మల్‌రూరల్: మండలంలోని అనంతపేట కేజీబీవీలో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎ ంఈఓ వెంకటేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. అ టెండర్ (ఓసీ), హెడ్ కుక్ (బీసీ–ఏ) పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. పదోతరగతి ఉత్తీర్ణత క ల్గినవారు ఈనెల 15 లోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 25న మెరిట్ లిస్టును ప్రకటిస్తామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం



సాయం అందిస్తున్న గ్రామస్తులు

కడెం: మండలంలోని నర్సింగాపూర్‌లో పేద కుటుంబానికి చెందిన రాచకొండ సత్తెవ్వ అనారోగ్యంతో బాధపడుతూ నిర్మల్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.నర్సింగాపూర్, చిన్నబెల్లాల్ గ్రామస్తులు సమకూర్చిన రూ. 50 వేలను శనివారం వారికి ఆసుపత్రిలో అందించారు. కార్యక్రమంలో దానవేని వెంకటేశ్ యాదవ్, దుమ్మని నవీన్, సంఘ సాయి, హరీశ్, గంగన్న తదితరులు ఉన్నారు.

జంధ్యాల పౌర్ణమి

కుంటాల: మండలంలోని కల్లూరు శ్రీ మార్కండేయస్వామి ఆలయంలో శనివారం జంధ్యాల పౌర్ణమిని పద్మశాలి సంఘం స భ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. జగ్నోపవితాన్ని సభ్యులు ధరించి సామూహిక రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల కన్వీనర్ గుద్దేటి గంగాధర్, సాయిరాం, గంగాధర్, ప్రసాద్, శివకుమార్, శ్రీనివాస్, నవీన్ తదితరులున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

భైంసాటౌన్: నిర్మల్, భైంసా బార్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను పట్టణంలోని ఆయన నివాసంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకేంద్రంలో జిల్లా, సెషన్స్ కోర్టు భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించేలా సహకరించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న కోర్టు ప్రాంగణంతోపాటు పక్కనే ఉన్న పాతతహసీల్దార్, ఆర్‌అండ్‌బీ కార్యాలయ స్థలాలను కేటాయించాలని విన్నవించారు. కార్యక్రమంలో నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్, భైంసా అధ్యక్షుడు సి.శంకర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

బుద్ధుడి బోధనలు అనుసరించాలి

తానూరు: ప్రపంచానికి శాంతి, అహింస మార్గం చూపిన బుద్ధుడి బోధనలను అనుసరించాలని పుజ్యబంతే దిపరత్న అన్నారు. శనివారం మండలంలోని ఎల్వత్ గ్రామంలో భారతీయ బౌద్ధమహాసభ ఆధ్వర్యంలో వర్షవాస్ కార్యక్రమంలో పాల్గొని బౌద్ధధమ్మము ప్రత్యేకతలు అనే అంశంపై మాట్లాడారు. సమాజంలో ప్రజ్ఞ, మైత్రి కరుణ అనే భావనలు పెంచేందుకు కృషి చేయాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరం ఉండాలని పేర్కొన్నారు. బస్టాండ్ ప్రాంతం నుంచి బుద్ధ విహార్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహాసభ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గడాపాలే, జిల్లా అధ్యక్షుడు రమేశ్‌బాబు వాగ్మారే, గంగాధర్, అజయ్ భీమ్‌రావ్, రాహుల్ శేషేరావ్, ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

'రిజర్వేషన్లు కల్పించాలి'

లోకేశ్వరం: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోశెట్టి డిమాండ్ చేశారు. శనివారం లోకేశ్వరం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో విలేకరులతో మాట్లాడా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ద్వంద్వ వైఖరి వీడి.. 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై చట్టం చేయకపోతే బీసీల ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. భోజన్న తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

ఖానాపూర్: కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని రంగపేట్‌లో 185వ బూత్ తోపాటు గోసంపల్లె 190వ బూత్ పరిధిలో బీజేపీ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. చంద్రశేఖర్, పద్మ య్య, లింగన్న, రాజేశ్, రవీందర్, సాయికుమార్, గణేశ్, రాజన్న, తదితరులున్నారు.

అనుబంధం..చిత్రమై నిలిచేలా

జిల్లాలో రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష అంటూ అక్కాచెల్లెళ్లు.. అన్నదమ్ములకు రాఖీలు కట్టారు. సోదరులు తమ అక్కాచెల్లెళ్లను ఆశీర్వదించి కానుకలు అందించారు. ఉద్యోగ, ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాల్లో ఉంటున్నవారు స్వస్థలాలకు రావడంతో ఇళ్లల్లో పండుగ సందడి నెలకొంది. సాక్షి నిర్వహించిన సెల్ఫీ విత్ రాఖీ కార్యక్రమానికి కూడా అనూహ్య స్పందన వచ్చింది. జిల్లా నలు మూలల నుంచి పలువురు తాము జరుపుకొన్న రాఖీ వేడుకల ఫొటోలను ఎప్పటికీ చిత్రమై నిలిచేలా 'సాక్షి'తో పంచుకున్నారు. ఆ దృశ్యాలివీ.



నరేశ్, జామ్, సారంగాపూర్



రమేశ్, మీరా అరవింద్, ప్రియదర్శినినగర్, నిర్మల్



శేఖర్, సోన్



నేల్ల ప్రశాంత్, వెంకటాద్రిపేట్, నిర్మల్



ముదారపు పరమేశ్వర్, నిర్మల్



శశిరాజ్ సుధారాణి, శివాజీనగర్, నిర్మల్



నిహాన్‌తేజ్, సాయిప్రియ, జామ్ గ్రామం

సాయిదీక్షిత్, రిష్మక, ప్రియదర్శినినగర్, నిర్మల్



నర్తనప్రియ, నేత్రవర్షిణి, అందకూర్, కుంటాల



నడిపొల్ల మంజూష, రాంపూర్, నర్సాపూర్(జి)

వికాస్, ధర్యాపూర్, నర్సాపూర్(జి)



ముద్దం భోజన్న, అందకూర్, కుంటాల



రాణి, అద్విత్, శ్రీరితిన్, నిర్మల్



నాంపల్లి శాలిని, రాజు, కళానగర్, నిర్మల్



లాస్య, రితిక్, కుంటాల



విరాట్, వియాన్షిక, ప్రియదర్శినినగర్, నిర్మల్



పెంట అశోక్, నిర్మల్



ఎస్.భూమన్న, అనసూయ, రాంపూర్, నిర్మల్



తోట సృజన్, నిర్మల్



భోజన్న, అందకూర్, కుంటాల



అద్విత్, రితన్య నిర్మల్



సాయిప్రణవ్, లక్ష్మీప్రసన్న నిర్మల్



శ్రీనిధి మణికంఠ, నిర్మల్

పవార్ తిరుమల, వెంకటేశ్, నీలాయిపేట్



అమూల్య, కార్తీక్, మహావీర్ తండా, సారంగపూర్



పెంట పవన్‌కుమార్, లిఖిత, శ్రీనగర్‌కాలనీ, నిర్మల్



నవీన్, నిర్మల్



టి.శివకృష్ణ గౌడ్, ఇంద్రానగర్, నిర్మల్



అదిత్ సుహాస్, అభిరా స్మృతి, నిర్మల్



కన్నూరి సతీశ్, నచ్చన్‌ఎల్లాపూర్, కడెం



హన్షిత్, ధని, సారంగాపూర్



శ్రావిక, శ్రీయాన్ష్, నిర్మల్

రక్షాబంధన్ వేడుకలు

జిల్లావ్యాప్తంగా శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోదరీమణులు, తమ సోదరుల ఇళ్లకు చేరుకుని రాఖీలు కట్టారు. మిఠాయిలు తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు సైతం ఒకరికొకరు రాఖీ కట్టుకొని తమ అనుబంధాన్ని చాటారు. మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్‌రావు పటేల్‌కు వారి నివాసాలకు వెళ్లి వారి సోదరి తారాబాయి రాఖీ కట్టి శుభాకాంక్షలు చెప్పారు. పలువురు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



నిర్మల్‌లో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి రాఖీ కడుతున్న తన సోదరి



ప్యారమూర్ దత్తాశ్రమంలో అవధూతానంద సరస్వతీ మహరాజ్ జయంతి వేడుకలో భక్తులు



మాజీ ఎమ్మెల్యే నారాయణరావుకు రాఖీ కడుతున్న సోదరి తారాబాయి



ఖానాపూర్: మస్కాపూర్‌లో అంజాద్‌కు రాఖీ కడుతున్న భైంసా కోర్టు పీపీ అరుణ

ఎల్లలు దాటి వచ్చిన మహిళలు..

నిర్మల్‌ఖిల్లా: జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్‌కు చెందిన జల్ల గంగాధర్ రేషన్ షాపు నిర్వహిస్తుండగా ఇతడి అక్క తాళ్ల లక్ష్మి మహారాష్ట్రలోని ముంబైలో స్థిరపడింది. తమ్ముడికి రాఖీ కట్టేందుకు ముంబై నుంచి నిర్మల్‌కు వచ్చి ఆత్మీయత చాటుకుంది. తొమ్మిదేళ్ల అనంతరం తన తమ్ముళ్లకు రాఖీ కట్టేందుకు అమెరికా దేశం నుంచి నిర్మల్‌లోని బంగల్‌పేట్‌కు వచ్చింది దూస శిరీష. ఈమె అ మెరికాలోని న్యూజెర్సీ ప్రాంతంలో భర్త, పిల్లలతో స్థిరపడింది. 2016 తర్వాత వీసా, కరోనా సంక్షోభం తదితర కారణాలతో తొమ్మిదేళ్లు మన దేశానికి రాలేకపోయింది. ఇప్పుడు వచ్చిన దూస శిరీష తన సోదరులైన చిలుక శ్రీనివాస్, వంశీకృష్ణలకు రాఖీకట్టింది.



ముంబై నుంచి వచ్చి రాఖీ కడుతున్న లక్ష్మి



న్యూజెర్సీ నుంచి వచ్చి రాఖీ కడుతున్న శిరీష

ఆలయంలో పూజలు

నిర్మల్: నర్సాపూర్(జి) మండలంలోని టెంబుర్ని గ్రామంలో స్వయంభువుగా వెలిసిన శ్రీ చక్ర శివ లింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. డాక్టర్ దేవేందర్ రెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు దేవేందర్ రెడ్డిని సన్మానించి ఆలయ చిత్రపటం అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మల శ్రీధర్ రెడ్డి, సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని అటవీ పరిసర ప్రాంతాల్లో వెలిసిన సూర్యాపూర్ శ్రీ రాజరాజేశ్వరాలయంలో శ్రావణమాసం శనివారం పురస్కరించుకుని శివలింగానికి అభిషేకం, బిల్వార్చన చేశారు. ఓలా, దౌనెల్లి శివాలయాలు, కుంటాలలోని మహాదేవుని, శ్రీ, ఉమామహేశ్వర, ఆత్మలింగాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

సప్తమి వేడుకలు ప్రారంభం

కుంటాల: కృష్ణాష్టమి పండుగ పురస్కరించుకుని కుంటాలలో శనివారం సప్తమి వేడుకలు ప్రారంభమయ్యాయి. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామంలోని ప్రధాన ఆలయాల వద్దకు గ్రామస్తులు భాజా భజంత్రీలతో వెళ్లి జెండాలు ప్రతిష్ఠించారు. సాయంత్రం హారతి అనంతరం ఏకతాళం, భజన ప్రారంభించారు. హనుమాన్, ప్రాచీన శ్రీకృష్ణ ఆలయంలో వారంపాటు వేడుకలు నిర్వహిస్తారు. కృష్ణాష్టమి పండుగ రోజు కృష్ణుడి చిత్రపటం ఊరేగిస్తారు. సప్తమి వేడుకలు విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరారు.

ఘనంగా ఆదివాసీ దినోత్సవం



ఖానాపూర్‌లోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో ఆదివాసీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



భైంసాలో నాయక్‌పోడ్ కులస్తులు..



సారంగపూర్ : కౌట్ల(బి) గ్రామంలో..

ఖానాపూర్: పట్టణంలోని జగన్నాథ్‌రావు, కుమురం భీం చౌరస్తాల్లో శనివారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. నంది రామయ్య, అంకుశ్‌రా వు, మాడావి లింగు, రాజేశ్వర్, ఆత్రం భీంరావు, మారుతి, అశోక్, దేవరావు తదితరులున్నారు.

భైంసాటౌన్: పట్టణంలో ఆదివాసీ నాయక్‌పోడ్ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివాసీ అమరవీరులకు నివాళులర్పించారు. రాష్ట్ర ఉద్యోగ సంఘం కార్యవర్గ సభ్యులు గురుడు సునీల్, దశరథ్, లక్ష్మణ్, రామదాసు, నరేశ్, లింగయ్య, శివ ఉన్నారు.

సారంగపూర్: మండలంలోని కౌట్ల(బి) గ్రామంలో ఆదివాసీ, నాయక్‌పోడ్ సంఘాల నాయకులు భీం విగ్రహానికి నివాళులర్పించారు. రాథోడ్ సదాశింగ్, గణేశ్, బట్టు భోజన్న, ఆదివాసీ నాయకులు లింగం, నారాయణ, శివన్న తదితరులు ఉన్నారు.

పెంబి: మండల కేంద్రంతోపాటు వేణునగర్ గ్రామంలో ఆదివాసీల జెండా ఆవిష్కరించారు.

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో నాయక్‌పోడ్ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సుధాకర్, సుదర్శన్ నాయక్‌పోడ్ కులస్తులు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని వాలేగాం గ్రామంలో కుమురంభీం, మద్ది రాంచందర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం సభ్యులు సుభాశ్, గోపాల్, సతీశ్, రవి, శ్రీను, మహేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం/దిలావర్‌పూర్: మండల్లాలోని గ్రామాల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. మండలకేంద్రంలోని వీధుల్లో ఆదివాసీలు ర్యాలీ తీశారు. కుమురం భీం విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విధుల నుంచే వేడుకల్లో పాల్గొన్న జవాన్

లక్ష్మణచాంద: తన ఇంట్లో శనివారం జరిగిన రాఖీ వేడుకల్లో ఓ ఆర్మీ జవాన్ విధుల నుంచే వీడియో కాల్‌లో పాల్గొని మురిసిపోయాడు. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే ఆర్మీ జవాన్ ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. సెలవు దొరకకపోవడంతో ఇంటికి రాలేదు. తన కుటుంబసభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడి తన సంతోషం పంచుకున్నాడు. పండుగ కంటే దేశ రక్షణ తనకు ముఖ్యమని గర్వంగా చెప్పుకొచ్చాడు.



కశ్మీర్ నుంచి వీడియోకాల్ మాట్లాడుతున్న ఆర్మీ జవాన్ శ్రీనివాస్